ప్రజాశక్తి

బుధవారం 14 ఆగస్టు 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ఇంక సర్దుకోండి..!

స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు.. రాజీనామాల కోసం ఒత్తిళ్లు

ఇటీవల అమరావతి మండలం చావుపాడు అంగన్వాడీ కేంద్రంలో సిబ్బందిని వెళ్లిపోవాలని గొడవ పడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ తక్కువ జీతాలు, గౌరవ వేతనాలతోనే స్కీమ్ వర్కర్లు, చిరుద్యోగులు ప్రజలకు సేవలు అందిస్తున్నారు. అలాంటి వారిపై ప్రభుత్వాలు మారిన ప్రతిసారీ రాజకీయ వేధింపులు, తొలగింపు భయాలు సాధారణమయ్యాయి. పక్షపాత వైఖరి, కక్షసాధింపు చర్యలతో వీరి నలిగిపోతున్నారు. తాజాగా రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఈ వేధింపులు మరింతగా పెరిగాయి. అంగన్వాడీలు, ఆయాలు, విఒఎలు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లను రాజీనామాలు చేయాలంటూ గ్రామ స్థాయి నాయకులు ఒత్తిళ్లు చేస్తున్నారు. కొన్నిచోట్ల ఇప్పటికే బలవంతంగా రాజీనాయాలు చేయించగా, మరికొందరు వేధింపులు తాళలేక రాజీనామాలు చేశారు.

ఇటీవల వేధింపులు తట్టుకోలేక గుండెపోటుతో ఆస్పత్రి పాలైన చిలకలూరిపేట మండలం గంగన్నపాలెంలో అంగన్వాడీ కార్యకర్త ఏసు మరియమ్మను పరామర్శిస్తున్న యూనియన్ నాయకులు

మరికొందర్ని తొలగించాలంటూ జాబితాను కూటమి పార్టీల నాయకులు ఎమ్మెల్యేలకు ఇస్తున్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్నాడు జిల్లాలో మధ్యాహ్న భోజన కార్మికుల్లో

2లో

ప్రస్తుత నీటిని సాగుకు వినియోగించుకోవాలి : పల్నాడు జెసి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సాగర్ నుండి విడుదల చేసిన నీటితో తాగునీటి చెరువులను సమృద్ధిగా నింపామని పల్నాడు జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. కృష్ణానది ఎగువ పరీవాహక ప్రాంతం నుండి వస్తున్న వరద నీటిని దిగువ ప్రాజెక్టులకు విడుదల చేయడంతో నాగార్జున సాగర్ జలాశయం నిండడంతో ప్రకాశం జిల్లా గుండ్లకమ్మ ప్రాజెక్టుకు, రామతీర్థం బాలెన్సింగ్ రిజర్వాయర్‌కు వరద నీటిని తరలిస్తామన్నారు. ప్రస్తుతం ప్రధాన కాల్వల గుండా వస్తున్న వరద నీటిని అవసరమైన ప్రాంతాల్లో రైతులు సాగుకు వినియోగించుకునేలా ఎన్ఎస్‌పి, వ్యవసాయాధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు

వరమైన చికిత్సా కేంద్రం

తెనాలిలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో మార్చి నుంచి సేవలు

జిల్లా సత్వర చికిత్సా కేంద్రం

ప్రజాశక్తి-తెనాలి

రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం.. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఓ వరం. శారీరకంగాకాని, మానసికంగాని వారిలో లోపాలను గుర్తించి అందించే సేవలు అపురూపంగా ఉన్నాయి. కార్పొరేట్ వైద్యం జడలు విప్పుకున్న తరుణంలో పేద, మద్యతరగతి వారు అందుకోలేని స్థాయిలో వైద్య ఖర్చులున్నాయి. అలాగని పిల్లల్లో మానసిక వైకల్యాన్ని చూస్తూ వదిలిపెట్టలేని తల్లిదండ్రులకు స్వాంతనగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం నిలుస్తోంది. తెనాలి డివిజన్‌లో జిల్లా సత్వర చికిత్సా కేంద్రంలో పుట్టిన బిడ్డ నుంచి 18 ఏళ్ల వయసు కలిగిన ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలిలా ఉన్నాయి..

నేషనల్ హెల్త్ మిషన్ సహకారంతో తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాల్లో రూ.1.06 కోట్లతో జిల్లా సత్వర చికిత్సా కేంద్రం నిర్మాణానికి 2021 జనవరిలో శంఖుస్థాపన చేశారు. భవన నిర్మాణం 2023 డిసెంబర్‌కు పూర్తికాగా, మార్చి 2024 నుంచి వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ముఖ్యంగా ఈ కేంద్రంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 18 ఏళ్ల వరకూ చికిత్స అందుబాటులో ఉంది. వివిధ లోపాలతో పుట్టిన పిల్లలకు 'ఫోర్ డి' ఫార్ములాలో చికిత్స అందిస్తారు. ఫోర్ డి అంటే పుట్టిన పిల్లలో వచ్చే వివిధ రకాల లోపాలను నాగులు రకాలుగా విభజించి, వైద్యసేవలిందిస్తున్నారు. వాటిలో ముఖ్యంగా మొదటిది గ్రహణమొర్రి, వెన్నుపూసలో వచ్చే న్యూరల్ ట్యూబ్ డిఫెక్ట్, పుట్టుకతో వచ్చే గుండెజబ్బులు, వినికిడి లోపం. రెండవది విటమిన్ లోపం, విటమిన్ ఎ, విటమిన్ డి, ఐరన్ లోపం, పుట్టుకతో వచ్చే రక్తహీనత, ఇన్‌ఫెక్షన్స్. మూడవదిగా ఎముకల్లో వంకర, నడుము, కాళ్లు వంకరతో పుట్టడం. నాల్గవదిగా ఆటిజం.. బ్రెయిన్ డ్యామేజ్, పుట్టినపుడు పిల్లలు ఏడవకపోవటం, ఇతర పిల్లలతో కలిసి ఆడుకోకపోవటం, హైపర్ యాక్టివ్‌గా ఉండటం వంటి సమస్యలు. ఇలా ఫోర్ డి ఫార్ములాలో ఆయా లోపాలు కలిగిన పిల్లలకు చికిత్స అందించటమే జిల్లా సత్వర చికిత్సా కేంద్రంలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం. పిల్లల్లో ఉన్న మానసిక, శారీరక వైకల్యాన్ని గుర్తించి, వారి పరిధిలో వైద్యం అందిస్తారు. ఆపరేషన్ అవసరమైన వారిని ముందుగా ఒప్పందం కుదుర్చుకున్న స్మైల్ హాస్పిటల్‌కు తరలిస్తారు. దీంతో

2లో

రాయితీపై వరి విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాయితీపై ఇస్తున్న వరి విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ.మురళి అన్నారు. నరసరావుపేట మండలంలోని రావిపాడు రైతుసేవా కేంద్రంలో విత్తనాలను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ కిలోకు రూ.5 చొప్పున రాయితీపై సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. జె.జి.ఎల్. 384 రకానికి ప్రత్యామ్నాయంగా స్వల్పకాలిక రకాలైన ఎం.టి.యు 1224, కె.ఎన్.ఎమ్ 1638, ఎన్ ఎల్ ఆర్ 34449 రకములపై రైతులకు అవగాహన కల్పించారు. లాం ఫాం వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.వెంకట రాములు వరిలోని విత్తన రకాలను విత్తన శుద్ధిని నారుమళ్ల పెంపకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు పంపిణీ చేశారు. ఎడిఎ పి.మస్తానమ్మ, ఏవో వి.నరేంద్రబాబు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో ఎమ్మెల్యే పరిశీలన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రయాణికులకు సదుపాయాలు కల్పించడంలో అధికారులు మానవతా దక్పథంతో ఆలోచించాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట రైల్వే స్టేషన్‌ను ఆయన మంగళవారం సందర్శించి తాగునీరు, మరుగుదొడ్లు, రైల్వేట్రాక్ పరిసరాలను పరిశీలించారు. ప్రయాణికులకు అందించే ఆహారంపై ఫిర్యాదులు వస్తున్నాయని, అధికారులు దృష్టి పెట్టాలని కోరారు.

ఆలయ చైర్మన్ పదవికి పుట్టి శాస్త్రి రాజీనామా

ప్రజాశక్తి - తుళ్లూరు

మండలంలోని పెదపరిమి వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ పదవికి పుట్టి శాస్త్రి మంగళవారం రాజీనామా చేశారు. గత కాంగ్రెస్, వైసిపి ప్రభుత్వంలో 15 ఏళ్లలో 5 సార్లు ఎండోమెంట్ ట్రస్ట్‌బోర్డు తనను అలయ చైర్మన్‌గా ఎన్నుకున్నట్టు చెప్పారు. 2026 వరకు తనకు పదవీకాలం ఉన్నప్పటికీ ప్రభుత్వం మారిన నేపథ్యంలో కొత్తవారికి అవకాశం ఇవ్వడం సబబు ఆనిపించి రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. తన పదవీ కాలంలో తనకు సహకరించిన అధికారులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

చలపతిలో అవయవదానంపై అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

లాం, చలపతి ఫార్మసీ కాలేజిలో ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో అవయవదానంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. గుంటూరు మెడికల్ కాలేజి నెఫ్రాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.శివరామకృష్ణ మాట్లాడుతూ ఒక మనిషి మరణించిన తర్వాత కూడా జీవించటం ఒక్క అవయవదానం ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. ఎంతోమంది రక్తం లేక, అవసరమైన అవయవం దొరకక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.అటువంటి వారి ప్రాణాలను కాపాడటానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా అవయవదానానికి ముందుకు రావాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కె.యన్.రిజినికాంత్ డాక్టర్ శివరామకృష్ణను అభినందించారు.

ఇంక సర్దుకోండి..!

(మొదటి పేజీ తరువాయి)

65 శాతం మందికి పైగా తొలగించగా జిల్లా వ్యాప్తంగా 10 మందికిపైగా అంగన్వాడీలు వేధింపులు, దౌర్జన్యాలు, దాడుల నేపథ్యంలో రాజీనామాలు చేశారు. 30 మందికిపైగా అంగన్వాడీలు రాజీనామాలకు నిరాకరించి ప్రస్తుతం విధులకు సెలవు పెట్టి బతుకుదెరువు కోసం కూలీ పనులు చేసుకుంటున్నారు. అంగన్‌వాడీలపై రాజకీయ వేధింపులతోపాటు పీడీ, సీడీపీవోలు వేధిస్తున్నాని వారు వాపోతున్నారు. బిల్లులు చేయాలంటే 10 శాతం కమిషన్ ఇవ్వాలనడంతోపాటు పీడీ ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశాలకు ప్రభుత్వ పరంగా బిల్లులు పెట్టుకునే వెసులుబాటున్నా అంగన్వాడీ వద్ద వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తమను తొలగించి టిడిపి నాయకులు తమ అనునయులను నియమించడానికి యత్నిస్తున్నారని, కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని స్కీం వర్కర్లు వాపోతున్నారు. తామూ బలహీన వర్గాల వారిమేనని, మా పొట్టకొట్టడం ఏమిటని ఆవేదనకు గురవుతున్నారు.

వేధింపులపై కలెక్టర్ స్పందించాలి

బి.భవానిబాయ్, అంగన్వాడీ కార్యకర్త, వెంకటాయిపాలెం, బెల్లంకొండ మండలం.

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న స్కీం వర్కర్లను యథావిధిగా పని చేసుకునేలా చూడాలి. వేధింపులు తాళలేక సెలవు పెట్టి కూలి పనులకు వెళుతున్నా. యూనియన్ నాయకులు అండగా ఉంటామని భరోసా ఇవ్వడంతో రాజీనామా చేయలేదు.

రాజీనామా కోసం దౌర్జన్యం

జ్యోతి, ఆశా కార్యకర్త, ఎమ్మాజీగూడెం, బెల్లంకొండ మండలం.

గర్భిణులకు, చిన్నారులకు ఎప్పటికప్పుడు వైద్యారోగ్య శాఖ అధికారుల సూచనల మేరకు టీకాలు వేయడంతోపాటు ఇతర పథకాల అమలులో అంకిత భావంతో పని చేశా. అయినా గ్రామ నాయకులు కనికరం చూపకుండా రాజీనామా చేయాలని దౌర్జన్యం చేస్తున్నారు.

వేడుకున్నా కనికరం లేదు

కడియం నాగేంద్రం, అంగన్వాడీ ఆయా, కాకాని వారిపాలెం, కారంపూడి మండలం.

నా 30 ఏళ్ల సర్వీసులో పని తీరును ఎన్నో సందర్భాల్లో అధికారులు ప్రశంసించారు. ప్రస్తుతం భర్త అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ పరిస్థితులలో కుటుంబం నాపై ఆధారపడి ఉంది. గ్రామ నాయకులకు వేడుకున్నా కనికరం చూపడం లేదు. ఇక దయచేయండి.. మా వాళ్ళు వస్తారు.. అంటూ వ్యంగంగా మాట్లాడుతున్నారు.

బిల్లులు సకాలంలో రాకపోయినా

డి.శివకుమారి, శ్రామిక మహిళ సమన్వయ కమిటీ పల్నాడు జిల్లా కన్వీనర్

మధ్యాహ్న భోజన పథకాన్ని కార్మికులు బిల్లులు సకాలంలో రాకపోయినా, వంట సామాన్లు ఇవ్వకపోయినా, కొన్ని ప్రాంతాల్లో వంటలు చేసేందుకు షెడ్లు లేకపోయినా, సామాజిక బాధ్యతగా వంటలు చేసి కార్మికులు విద్యార్థులకు సకాలంలో భోజనం అందిస్తున్నారు. అటువంటి వారిపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు అధికార పార్టీ నాయకులు పాల్పడుతున్నారు. వారి చర్యలతో స్కీమ్ వర్కర్లు రోడ్డున పడుతున్నారు.

ప్రభుత్వ మాటలకు వాస్తవానికి పొంతన లేదు

జి.మల్లీశ్వరి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి.

కక్షపూరిత రాజకీయాలు చేసేది లేదని ఒకవైపు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్ ప్రకటనలు చేస్తున్నా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ప్రభుత్వం తక్షణమే స్పందించి స్కీం వర్కర్లపై వేధింపులు ఆపాలి.

కక్ష సాధింపు చర్యలు ఆపకపోతే పోరాటం తప్పదు

ఎస్.ఆంజనేయులునాయక్, సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి.

ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ నాయకులు కేవలం కింది స్థాయి ఉద్యోగులను, స్కీమ్ వర్కర్లను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు, తొలగింపునకు పాల్పడుతున్నారు. ప్రజలకు సేవ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వారు చిరు ఉద్యోగులు, కార్మికుల పొట్టలు కొట్టడం సమంజసం కాదు. వేధింపులు ఆపకుంటే పోరాటం తప్పదు.

ఇబిహెచ్ ఆస్పత్రిని సందర్శించనున్న జాన్‌కుమార్ దాసరి దంపతులు

ప్రజాశక్తి - పొన్నూరు

కెప్టెన్ కె. కనక రత్నం

పొన్నూరు సాల్వేషన్ ఆర్మీ ఇవాంజిలిన్ బూత్ ఆసుపత్రిలో నిర్వహించనున్న స్వాతంత్ర దినోత్సవాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొనేందుకు ఐహెచ్‌క్యూ లండన్ కమిషనర్ జాన్ కుమార్ దాసరి, మణికుమారి దాసరి దంపతులు బుధవారం పొన్నూరు రానున్నారని పొన్నూరు ఈబిహెచ్ ఆసుపత్రి ఎడి కెప్టెన్ కె.కనకరత్నం మంగళవారం తెలిపారు. 14 ఇబిహెచ్ ఆసుపత్రిలో జరిగే స్వాతంత్ర దినోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సాల్వేషన్ ఆర్మీ, జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. 15న ఆయన స్వగ్రామమైన ఏలూరు జిల్లా పాత ముప్పర్రులో ఏర్పాటు చేసిన పలు సేవా కార్యక్రమాలు, స్వాతంత్ర దినోత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. సాల్వేషన్ ఆర్మీ అందించే సేవలను ఆసియా ఖండంలోని దేశాల్లో అనేక సేవలను ఆయన అందిస్తున్నారని చెప్పారు. సాల్వేషన్ ఆర్మీలో పలు హోదాల్లో ఆయన పనిచేసి ఉన్నత స్థానానికి ఎదిగారని తెలిపారు. గతంలో పొన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా పనిచేయటమే కాకుండా, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. కమిషనర్‌గా ఉన్నత స్థానానికి ఎదిగిన జాన్ కుమార్ దాసరి దంపతులు పొన్నూరు ఇబిహెచ్ ఆసుపత్రికి తొలిసారి వస్తున్న సందర్భంగా ఘనస్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేశామన్నారు.

గ్రామీణాభివృద్ధిపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - చేబ్రోలు

గ్రామీణాభివృద్ధిపై సర్పంచులు, కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.బాబురావు అన్నారు. మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో గ్రామీణాభివృద్ధి ప్రణాళికపై సర్పంచులకు, పంచాయతీ కార్యదర్సులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ తరగతులు బుధవారం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణలో పంచాయతీల నియమనిబంధనలు , చట్టాలు , సమావేశాలు, పారిశుధ్యం, ప్రజల ఆరోగ్యం, రోడ్లు, తాగునీటి సరఫరా, అంశాల వారీగా నిధుల వినియోగం అంశాల గురించి అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. చెత్త నుండి సంపద సృష్టి, స్థానిక సంస్థల ద్వారానే సాధ్యమని చెప్పారు. శిక్షణ కార్యక్రమం రెండవ రోజైన చేబ్రోలు గ్రామ పంచాయతిలోని సాలిడ్‌వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ షెడ్డు పరిశీలించి, గృహాల నుండి సేకరించిన ఘనవ్యర్థాల నిర్వహణ గురించి క్లాప్ మిత్రలకు అవగాహన కల్పించారన్నారు. ఇఓపిఆర్‌డి జి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల కోఆర్డినేటర్ జి ప్రసాదరావు, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై ఎంఎఎంలో సెమినార్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మారుతున్న ఆధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు విద్యార్థులు అందిపుచ్చుకుని నూతన ఆవిష్కరణలు ఆవిష్కరించాలని ఎంఎఎం కళాశాలల డైరెక్టర్ దరువూరి శ్రావ్య అన్నారు. నరసరావుపేట మండలంలోని కేసానుపల్లి గ్రామ పరిధిలోగల ఎంఎఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం 'ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్' అంశంపై మంగళవారం సెమినార్ నిర్వహించారు. శ్రావ్య మాట్లాడుతూ యువత మంచి స్కిల్స్ తో జాబ్స్ తెచ్చుకోవాలంటే ఎప్పటికప్పుడు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సాదినేని రామారావు మాట్లాడుతూ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్‌పై చాలా ఉద్యోగావకాశాలు వస్తున్నాయని, దానికి సంబంధించి ట్రెనింగ్ ఇస్తామని చెప్పారు. కళాశాల చైర్మెన్ మేదరమెట్ల శేషగిరిరావు మాట్లాడుతూ నిత్యం విద్యార్థిగా అన్నీ నేర్చుకుంటూ కష్టపడితేనే మంచి స్థాయికి వెళ్తారని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మన జీవితంలో ఒక భాగమైందని, దానిని సరైన మార్గంలో ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ నుండి డాక్టర్ శ్యామ్ కుమార్ హాజరయ్యారు. ప్రోగ్రాం కన్వీనర్ ప్రొఫెసర్ జె.రవిశంకర్, విభాగతిపతులు రాధికా, నవీన్, సంధ్య పాల్గొన్నారు.

చిన్నారుల ఆటపాటలకు ఏర్పాటు చేసిన ఆటవస్తువులు

వరమైన చికిత్సా కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

మానసిక, శారీరక వైకల్యంతో పుట్టిన పిల్లల విషయంలో తల్లిదండ్రుల ఆందోళనకు, ఆవేదనకు కొంత తెరపడినట్లే. చిన్నారుల్లో లోపాలను గుర్తించేక్రమంలో వారు ఒత్తిడికి గురికాకుండా ఆటపాటలలో నిమగ్నమయ్యేలా చేస్తారు. అందుకు సంబంధించి ఒక చిల్డ్రన్ పార్కు వాతావరణం ఆసుపత్రిలో ఉంటుంది.

అందుబాటులో పూర్తిస్థాయి వైద్య సిబ్బంది

జిల్లా సత్వర చికిత్సా కేంద్రంలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం అమలుకు జిల్లా కేంద్రంగా జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ఉంటారు. ఆయన పరిధిలో తెనాలి, గుంటూరు డివిజన్ మేనేజర్లు ఉంటారు. వైద్య బృందం విషయానికి వస్తే పీడియాట్రీషియన్, మెడికల్ ఆఫీసర్, డెంటల్ ఆఫీసర్, చైల్డ్ సైకాలజిస్ట్, ఫిజియోథెరపిస్ట్, స్పెషల్ ఎడ్యుకేటర్, ఆడియాలజిస్ట్, ఆప్టోమెట్రీషియన్, ఇరువురు స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, సోషల్ వర్కర్ సిబ్బందిగా ఉన్నారు.

ఖరీదైన ఆపరేషన్లు ఉచితంగా చేయించాం

డాక్టర్ టి.మధుబాబు, పీడియాట్రిక్స్

మానసిక శారీకర వికలాంగుల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన జిల్లా సత్వర చికిత్సా కేంద్రంలో రోజూ కనీసం 15 మంది ఓపి ఉటుంది. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వైద్యసేవలు అదుతున్నాయి. వైకల్యం గుర్తించిన 60 మంది చిన్నారులకు ఇటీవలే ఓ ఎన్జీవో సహకారంతో బూట్లు అందించాం. నెలలు నిండకుండా పుట్టిన చిన్నారికి కంటి సంబంధిత సమస్య గుర్తించి, లేజర్ ట్రీట్‌మెంట్ ద్వారా చూపు వచ్చేలా చేశాం. గుండె సంబంధిత వ్యాధిని గుర్తించిన చిన్నారికి తిరుపతిలో ఖరీదైన ఆపరేషన్ ఉచితంగా చేయించాం. అన్నింటినీ మించి ఓ చిన్నారిలో బోన్‌మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ అవశ్యకతను గుర్తించాం. దీనికి రూ.14 లక్షల వరకూ ఖర్చవుతుంది. దానికి చికిత్స అందిస్తున్నాం. త్వరలోనే ఆపరేషన్ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. వివిధ రకాల వైకల్యంతో పుట్టిన పిల్లలకు ఖరీదైన వైద్యం ఉచితంగా అందుతున్న విషయాన్ని గుర్తించి దానిని సద్వినియోగం చేసుకోవాలి.

తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రుల చెంతకు

ప్రజాశక్తి - పొన్నూరు

ఓ బాలుడు తప్పిపోయి తిరిగి పోలీసుల సహాయంతో తల్లిదండ్రుల వద్దకు చేరాడు. పోలీసుల వివరాల మేరకు.. పొన్నూరు పట్టణానికి చెందిన కందుల కళ్యాణ్‌కి కందుల మణికంఠ(13) అనే కుమారుడు ఉన్నాడు. ఈ పిల్లవాడు సోమవారం సాయంత్రం నుండి ఇంటి వద్ద కనిపించకపోయాడు. దీంతో తండ్రి కళ్యాణ్ పొన్నూరు టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పొన్నూరు పట్టణ సిఐ పి.భాస్కర్ వెంటనే స్పందించి జిల్లాలోని పోలీస్ స్టేషన్‌లకు సమాచారం అందించారు. కళ్యాణ్ బంధువుల వివరాలు సేకరించి వారందరిని విషయం తెలియజేశారు. తప్పిపోయిన పిల్లవాడు మణికంఠ మంగళగిరిలో ఉన్నట్లు సమాచారంతో పోలీసులు వెళ్లి తీసుకొచ్చి తల్లిండ్రులకు అప్పగించారు. తప్పిపోయిన 24 గంటల్లోనే అతని ఆచూకీ తెలుసుకొని తల్లిదండ్రులకు అప్పగించిన అర్బన్ సిఐ భాస్కర్, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

చెల్లని చెక్కు కేసులో - డాక్టర్‌కి జైలు

ప్రజాశక్తి - మంగళగిరి

చెల్లని చెక్కు కేసులో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలికి ఆర్నెళ్ళు జైలు శిక్ష , రూ.ఆరు లక్షలు కాంపెన్సేషన్ చెల్లించాలని మంగళగిరి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ కె.సురేష్‌బాబు మంగళవారం తీర్పు చెప్పారు. మంగళగిరి వాసి ఫిర్యాది కోధమలకుమార్ వివరాల మేరకు.. ఎన్టీఆర్ జిల్లా పరిటాల, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు జంగా పద్మజ తన వద్ద రూ.10 లక్షలు తన కుటుంబ ఖర్చుల నిమత్తం తీసుకున్నారు. తర్వాత 2019లో రూ.ఆరు లక్షలకు పార్ట్ పేమెంట్ కింద చెక్కు ఇవ్వగా మంగళగిరి కెనరా బ్యాంకులో వెయ్యగా డబ్బులు లేదు. ఈ విషయాన్ని బ్యాంకు అధికారులు చెప్పారు. దీంతో చెక్కు బౌన్సు కేసు వేశారు. వాదోపవాదాలు విన్న అనంతరం న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

ద్విచక్ర వాహనం చోరీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలో ఓ మీసేవ కేంద్రం దగ్గర పార్కు చేసి ఉన్న ద్విచక్రవాహనం చోరీకి గురైంది. రాత్రి పార్కు చేసి ఉదయం చూడగా కనిపించకపోయింది. ఈ ఘటన మంగళవారం వెలుగుచూసింది. బాధితుని కథనం మేరకు.. మంగళగిరి పట్టణంలోని అన్నపూర్ణ డీలక్స్ ఎదురుగల మీ సేవ కేంద్రం దగ్గర బాధితుడు ద్విచక్రవాహనాన్ని సోమవారం రాత్రి పార్కు చేశాడు. ఉదయం వెళ్లి చూడగా స్కూటర్ కనిపించలేదు దీంతో బాధితుడు వెలవెలబోయాడు. గత ఏడాది ఇదే మీసేవ కేంద్రంలో కొంత సొత్తు కూడా చోరీకి గురైన సంఘటనా చోటుచేసుకోన్నది విధితమే బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

అసాంఘీక చర్యలను కట్టడి చేస్తాం : ఎస్ఐ

20 మందికి కౌన్సిలింగ్

ప్రజాశక్తి - చేబ్రోలు

అసాంఘీక చర్యలను కట్టడి చేస్తామని చేబ్రోలు నూతన ఎస్ఐ డి.వెంకటకష్ణ అన్నారు. మంగళవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. విధులు స్వీకరించిన తొలిరోజున మండల కేంద్రం చుట్టుపక్కల బహిరంగంగా మద్యపానం సేవిస్తూ అల్లర్లకు పాల్పడుతున్న 20 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. అల్లర్లు గొడవలకు పాల్పడితే కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. నిరంతరం ట్రాఫిక్ తో రద్దీగా ఉండే నారాకోడూరు సెంటర్ గురించి దృష్టి పెట్టామని చెప్పారు. కొత్త రెడ్డిపాలెం మైనర్ బాలిక నిందితుడిని పట్టుకోవడం స్టేషన్లో అలాగే పెండింగ్ ఉన్న ఇతర కేసులపై, ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ప్రజల శాంతి భద్రతల దష్ట్యా విజువల్‌పాలసీ ఫ్రెండ్లీ పాలసీతో సేవలందిస్తామన్నారు. ప్రజల శాంతి భద్రతలపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. ముఖ్యంగా మహిళల భద్రత, జూదం, పేకాట, అక్రమ మద్యం, గంజాయి లాంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉటుందని పేర్కొన్నారు.

కూటమి నేతల చిత్రపటాలు బహుకరణ

ప్రజాశక్తి - పెదకూరపాడు

వైసిపి ఓడించి కూటమి అధికారంలోకి రావడంతో కూటమి నేతల చిత్రపటాలను జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ అన్నారు. ప్రజలు తమకు అప్పగించింది అధికారం కాదని బాధ్యత అని ప్రజా ప్రతినిధులు అధికారులు గుర్తించాలన్నారు. ఈయన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను మాజీ ఎంపిపి బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, గళ్ళ బాబు, నెల్లూరు మల్లికార్జునరావు, మద్దినేని సత్యం, జాగర్లమూడి రఘు, లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు రాయపూడి సాంబశివరావులతో కలసి తహసిల్దార్ దానియేలుకు మంగళవారం అందజేశారు. కార్యాలయంలో ప్రజలకు, అర్జీదారులకు కనిపించే విధంగా చిత్రపటాలు ఏర్పాటు చేయాలని రమేష్ సూచించారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 55,002
మిర్చి ఎగుమతి	: 52,954
మిర్చి నిల్వ	: 23,296

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,000 - 17,500
నెం.5	8,600 - 12,000
273	9,000 - 12,500
341	9,000 - 15,500
	నాన్ ఎసి
తేజ	7,500 - 18,700
బడిగి	8,500 - 16,500
దేవనూరు డీలక్స్	9,500- 15,500
	ఎసి
334	8,000 -15,500
నెం.5	12,000 - 12,000
341	9,000 - 15,000
4884	8,500 - 14,000
తేజ	8,500 - 18,500
బడిగి	9,500 - 14,500
దేవనూరు డీలక్స్	9,000- 13,200
తాలుకాయలు	4,500 - 10,000

దస్తావేజు పోయినది

నేను ది.12-08-2024వ తేదిన గుంటూరు లోని తారకరామనగర్ 2వ లైన్ నందు నా యింటి స్థలం దస్తావేజులు ఫోటోస్టాట్ కాఫీలను తీయుటకు ఆటోలో వెళ్ళు చుండగా నాకు హక్కుగా గల టి.యస్ నెం 1791/f , నర్సరావుపేట, పల్నాడు జిల్లా, ఇంటి సిరాస్తి కి సంబంధించిన గుంటూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో బుక్కు నెం:3లో రిజిష్టరు కాబడిన వీలునామా డీడ్ దస్తావేజు నెం:310/1997 నా వద్ద నుండే జారీపడి పోయినది. ఎంత వెదకిన దొరకలేదు. కావున దొరికిన వారు తెలియజేయ గలరు.

ఇట్లు:- జవ్వాది వెంకట శేషారత్నం, భర్త లేటు నరేంద్ర ప్రసాద్ 3వ లైన్, విద్యానగర్, గుంటూరు.
ఫోన్:70956 99996

దావా సమన్లు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో: చీరాల

O.S. NO 370/2023

Between:-
ఊటుకూరి నళిని ..... వాది
మరియు
తవ్వా వెంకట సుబ్బరావు ...... ప్రతివాది

To
తవ్వా వెంకట సుబ్బరావు
S/o శీతారాం ప్రోప్రైటర్ శ్రీనివాస దాల్ ప్రొడ్యూసర్స్,డోర్ నెం 243/C, వినుకొండ రోడ్ , నరసరావు పేట, గుంటూరు జిల్లా

పై నెంబరు దావాని వాది ప్రతివాది నుండి రావలసిన ప్రామిసరి నోటు బాకీని రాబట్టుకొను నిమిత్తం పై కోర్టులో దాఖలు చేసినారు. సదురు దావాలో నీకు ఎన్ని సార్లు దావా సమన్లు పంపినను నీవు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున కోర్టువారు ఈ పత్రికా ప్రకటన ద్వారా దావా సమన్లు జారీ చేయుటకు ఆదేశాలు జారీ చేసియున్నారు. కావున ఈ దావా గురించి నీకు ఏమైన అభ్యంతరములు ఉన్న యెడల ది 21.08.2024 ఉదయం 10:30 నిమిషాలకు పైకోర్టు వారి యెదుట స్వయంగా లేదా వకీలు ద్వారా హజరయి మనవి చేసుకొనవలెను. లేనిచో నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు
ప్రకటన జారీ చేయువారు
బండారుపల్లి హేమంతకుమార్
బి.కామ్ .బి.ఎల్. అడ్వకేట్ & నోటరీ (కేంద్ర ప్రభుత్వం) చర్చ్ కాంపౌండ్ , పేరాల, చీరాల -523157

IN THE COURT OF HON'BLE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION), TENALI.
E.P. No. 1/2024 IN O.S. No. 231/2012

Between:
Jetty Venkata Ramana ...Decree Holder
AND
Annam Chittemma (died) & another ... Judgment Debtor

To
Ambati Ramana, W/o Achaiah, Aged 48 years, House-wife, R/o Nandivelugu Village, Tenali Mandal, Guntur District.

The Petitioner has filed the execution petition in the above matter. If you have got any objection, you may appear before this Court on 27-08-2024 at 10-30 A.M. either in person or through an Advocate and file your objection. If you fail to do so, the matter will be decided ex parte.
Date of Adjournment: 27-08-2024
(BY ORDER OF THE HON`BLE COURT)

Nannapaneni Madhava Rao
Advocate for Decree Holder
Cell No. 9493244873

IN THE COURT OF THE HON'BLE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION), TENALI.
E.P. No. 91/2022 IN O.S. No. 621/2021

Between:
Gunturu Sai Babu ...Decree Holder
AND
Divi Sithaiah Chowdary .... Judgment Debtor

To
Divi Sithaiah Chowdary, S/o Ramaiah, a/a 50 years, Hindu, Bricks Broker, R/o D. No. 7-2, 1st Ward, Tippalakatta Village, Kollur Mandal, Guntur District Tenali PJCJ.

The Petitioner has filed the execution petition in the above matter. If you have got any objection, you may appear before this Court on 13-09-2024 at 10-30 A.M. either in person or through an Advocate and file your objection. If you fail to do so, the matter will be decided ex parte.
Date of Adjournment: 13-09-2024
(BY ORDER OF THE HON`BLE COURT)

Nannapaneni Madhava Rao
Advocate for Decree Holder
Cell No. 9493244873

బహిరంగ ప్రకటన

నా క్లయింటు పల్నాడు జిల్లా, నకరికల్లు మండలం, నకరికల్లు గ్రామ కాపురస్థుడు, సి.హెచ్. వి.కె.యస్. ప్రకాశరావు 3/0. రామలింగం, యిచ్చిన సమాచారము ప్రకారము ఈ బహిరంగ ప్రకటన యివ్వడమైనది.

నా క్లయింటు నకరికల్లు లోని శ్రీ ప్రసన్నాంజనేయ రైస్ మిల్లు నుండి తన దస్తావేజులను జిరాక్స్ తీసుకొను నిమిత్తం వెళ్ళుచుండగా ఆయన తాలూకు ప్రాపర్టీ డాక్యుమెంట్కు లింకు దస్తావేజు నెం. 1028/2003, తేది 21-03-2003 (విజయవాడ యస్.ఆర్.ఓ.) పోయినది. అందు నిమిత్తం ది. 09-08-2024వ తేదిన నకరికల్లు పోలీస్ స్టేషన్లో సదరు పోయిన దస్తావేజు కొరకు రిపోర్టు యివ్వడమైనది. కనుక యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఎవరికైనా సదరు దస్తావేజు దొరికిన యెడల ఈ దిగువ తెలిపిన అడ్రస్కు తెలియపర్చి అందజేయ వలసినదిగా కోరడమైనది. అలా అందజేసిన వారికి తగిన పారితోషికం యివ్వబడును.

ఇట్లు
యం. పి. వెంకటేశ్వరరెడ్డి
డోరు నెం. 10-10-9/1, అరండల్‌పేట, నరసరావుపేట - 522601 పల్నాడు జిల్లా.
ఫోన్: 98499 46166.

Suit Summons
IN THE COURT OF THE IV ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION):: GUNTUR
O.S.No.272/2022

Between:
M/s.Sai Rama Enterprises, Vehicle Finance General, Rep., by its Authorized Signatory, Jonnala Srinivasa Reddy ....Plaintiff
And
M/s. Kaveri Industries Pvt. Ltd., Rep., by its Mg. Director, ... Defendant
To,
M/s. Kaveri Industries Pvt. Ltd., Rep., by its Mg. Director, Yarrabothula Naga Srinivasa Reddy, Son of Venkateswara Reddy, H.No.S.F-1, Bharath Bhavan, Mallikharjunapet, Guntur – 522002

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:29-08-2024కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:29-08-2024

చాగంటి రఘురామి రెడ్డి,
వాది తరపు న్యాయవాది,
7/4 అరండల్ పేట, గుంటూరు.
సెల్ 98483 65050

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:695/ 2021

Between:
State Bank Of India, SMEC, Guntur, Rep.by it's Chief Manager,Guntur ...Plaintiff
And
M/s.Vijaya Lakshmi Pan and Cool Drinks, Rep.by it's Prop.Challa Malakondaiah ... Defendant
To.
M/s.Vijaya Lakshmi Pan and Cool Drinks,Rep.by it's Prop.Challa Mala kondaiah, S/o.Venkateswarlu, R/o. Opp. Mirchi Yard 1 st Gate,Chilakaluri Pet Road,Guntur

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:06-09-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:06-09-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:484/ 2018

Between:
State Bank Of India, RACPC, Guntur, Rep.by it's Chief Manager-Maintenance RACPC,Guntur ....Plaintiff
And
Shaik Basheer Ahmed........ Defendant
To.
Shaik Basheer Ahmed, S/o.S.S.Peeram, R/o.Flat No.210, Mourya Nivas, Opp.Road to APSPDCL, Pedapalakaluru Road, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:23-08-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:23-08-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:518/ 2022

Between:
State Bank Of India, SMEC, Guntur, Rep.by it's Chief Manager, Guntur ....Plaintiff
And
Kalukuri Guravaiah ..... Defendant
To.
Kalukuri Guravaiah, S/o.Saidhulu, R/o. # 7-20-1314/B,15 th line, Sarada Colony, Guntur

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:23-08-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:23-08-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

చెరుకూరి శ్రీరాములుకు నివాళి

ప్రజాశక్తి - ముప్పాళ్ల

మాదలలో సిపిఎం వ్యవస్థాపకులు చెరుకూరి శ్రీరాములు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆ పార్టీ మండల కార్యదర్శి జి.బాలకృష్ణ పిలుపునిచ్చారు. చెరుకూరి శ్రీరాములు 29 వర్ధంతి సభ మాదలలో ఆయన స్థూపం వద్ద మంగళవారం నిర్వహించారు. ముందుగా శ్రీరాములు చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడుతూ చెరుకూరి శ్రీరాములు పేద కుటుంబంలో పుట్టినప్పటికీ నిరంతరం ప్రజా సమస్యలపై పని చేశారని అన్నారు. ఉపసర్పంచ్‌గా అనేక సేవలందించి ప్రజల మన్ననలను పొందారని చెప్పారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించడంలో ముందు నిలబడ్డారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.వెంకటరెడ్డి, జి.జాలయ్య, ఐ.వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి, సిహెచ్ నాగమల్లేశ్వరరావు, శ్రీరాములు కుటుంబీకులు పాల్గొన్నారు.

నేషనల్ చెస్ టోర్నమెంట్‌కు ఎంపికైన కృష్ణవేణి స్కూల్ విద్యార్థి

ప్రజాశక్తి - మాచర్ల

విజయనగరంలో ఇటీవల జరిగిన అండర్17 రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో స్థానిక క్రిష్ణవేణి స్కూల్ 1వ తరగతి చదువుతున్న విద్యార్థి జోషువా మాగ్నస్ ద్వితీయస్థానం కైవసం చేసుకున్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ హనుమంతురావు మంగళవారం తెలిపారు. జోషువా మాగ్నస్ సెప్టెంబర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటికి అర్హత సాధించినట్లు తెలిపారు. తాము విద్యార్దులకు చదువుతో పాటు వారు ఆసక్తి కనపర్చే ఆటల్లోనూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.జోషువా మాగ్నస్‌ను ప్రిన్సిపాల్‌తోపాటు స్కూల్ యాజమాన్య ప్రతినిధులు రామక్రిష్ణా, శ్రీధర్‌గుప్తా, సదాశివరాజు, హరీష్‌చంద్ర, స్కూల్ ఇన్‌ఛార్జీలు గౌరి, నాగజ్యోతి, కోచ్ కిరణ్ అభినందించారు.

వైసిపిని వీడి టిడిపిలో చేరిన కౌన్సిలర్లు

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పలువురు మున్సిపల్ కౌన్సిలర్లకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. మంగళవారం ఉదయం ఆయన సమక్షంలో వైసిపి కౌన్సిలర్లు ముదిశెట్టి శ్రీనివాసరావు, గట్ట కోటిరెడ్డి, చందుగౌడ్, వైసిపి నాయకులు వేముల దుర్గారావు, వెలిదండి శంకర్ తదితరులు టిడిపిలో చేరగా వారిని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, కౌన్సిలర్ మదార్‌సాహెబ్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై జెసి పరిశీలన

అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్వాతంత్ర్య దినోత్సవాలు నిర్వహించనున్న పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని కోడెల శివ ప్రసాద్ క్రీడా ప్రాంగణాన్ని అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే అధికారులతో కలిసి మంగళవారం సందర్శించారు. స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. వేడుకలు ఘనంగా నిర్వహించడానికి వీలుగా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని చెప్పారు. స్టేజ్ అలంకరణ, సీట్ల ఏర్పాటు, సౌండ్ సిస్టం, మైదానంలో అవసరమైన మేరకు మరమ్మతులు చేపట్టే విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా సరిచూసుకోవాలని సూచించారు. పైలెట్ వాహనం, శకటాల ప్రదర్శనకు ఉపయోగించే వాహనాల ఫిట్‌నెస్ చెక్ చేసుకోవాలన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ముందుగానే పారిశుధ్య పనులు చేపట్టాలని, వేడుకల రోజు అందరికీ సరిపడా తాగునీరు సమకూర్చాలని చెప్పారు. పోలీసు, ఎన్‌సిసి విభాగాల వారు గార్డ్ ఆఫ్ ఆనర్, పరేడ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై దృష్టి సారించాలని చెప్పారు. వేడుకులకు వచ్చే అతిథులకు, సామాన్య ప్రజలకు, విద్యార్థులకు, చిన్నారులకు ఇబ్బందులేమీ కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని, ఫైర్‌సేఫ్టీ ప్రమాణాలు సరిచూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

దుర్వ్యసనాలు-దేశ ప్రగతిపై ప్రభావాలపై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండల కేంద్రమైన రొంపిచర్లలోని భగత్‌సింగ్ భవన్ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ జెడ్‌పి పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. భవన ప్రాంగణంలో 'దుర్వ్యసనాలు-దేశ ప్రగతిపై వాటి ప్రభావాలు' అంశంపై పోటీలకు 300 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ ముఖ్య కార్యదర్శి సరికొండ రామకృష్ణంరాజు మాట్లాడుతూ సమ సమాజ స్థాపన, దేశ భవిష్యత్తు యువత సామర్థ్యం మీద ఆధారపడి ఉంటుందని గుర్తు చేస్తూ 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వ్యాస రచన పోటీలు నిర్వహించామన్నారు. ప్రస్తుత ఆధునిక యుగంలో యువత మత్తు పదార్థాలకు బానిసలై పెడదోవ పడుతున్న తీరు బాధాకరమన్నారు. యువత క్రమశిక్షణ నియమాలు అలవర్చుకోవాలని, దుర్వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. పోటీలోల భాగంగా 3 ఉత్తమ వ్యాసరచలను ఎంపిక చేసి ఆగస్టు 15న ఆయా పాఠశాల విద్యార్థులకు అదే పాఠశాలలో నగదు బహుమతి ప్రదానం చేస్తామని చెప్పారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులకు కమిటీ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వి.వెంకట సుబ్బరాజు, కె.శివరావు, బి.శివకృష్ణ, శేషంరాజు పాల్గొన్నారు.

త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

ప్రజాశక్తి - మేడికొండూరు : మండలంలోని విశదల అడ్డ రోడ్డు వద్ద గల ఎన్ఆర్ఐ ఐటి ఇంజినీరింగ్ కాలేజీలో స్వాతంత్ర ఉద్యమ ఘటనలపై విద్యార్థులకు అవగాహన సదస్సు మంగళశారం జరిగింది. బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఇంజినీర్ ఎస్.హనుమంతరావు మాట్లాడుతూ 1857లో సిపాయిల తిరుగుబాటు ఉద్యమంలో 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమం వరకు ఉద్యమాలను వివరించారు. ఎందరో సమరయోధుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యమని చెప్పారు. ఎన్నారై విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిడికిటి తిలక్‌బాబు, ప్రిన్సిపల్ కోటా శ్రీనివాసు, ఏవో సీతారామయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీహరిరావు, ఎన్ఎస్ఎస్ పిఒ మహేష్ పాల్గొన్నారు.

గిరిజన (స)జీవన చిత్రాలకు అవార్డు

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణానికి చెందిన ఛాయ చిత్రకారుడు కేసానపల్లి సుబ్బారావు తీసిన చిత్రాలకు అంతర్జాతీయ స్థాయిలో పురస్కారం లభించింది. ఈనెల 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని 2023-24 ఏడాదికి సంబంధించి ది ఇమేజ్ కొలీగ్ సొసైటి యుఎస్ఎ ఫెలో ఐసిఎస్ (ఎఫ్ఐసిఎస్) అంతర్జాతీయ స్థాయిలో పిక్టోరియల్ (కలర్) విభాగంలో నిర్వహించిన పోటీల్లో భాగంగా ఒడిస్సా, చత్తీస్‌ఘడ్‌లో తీసిన గిరిజన జీవనశైలి విధానంపై ఫొటో డాక్యుమెంటరీ పంపించారు. వీటిని ఇంటర్నేషనల్ కాలిఫోర్నియా పరిశీలించి కేసనపల్లి సుబ్బారావును పురస్కారానికి ఎంపిక

చేసినట్లు ఐసిఎస్ సంస్థ సిఇఒ టోనీ లి కిమ్ తున్ వెబ్సైట్ ద్వారా తెలిపారు. ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా కేసానుపల్లి సుబ్బారావు పురస్కారాన్ని ఐసిఎస్ జనరల్ చైర్మెన్ తమ్మ శ్రీనివాసరెడ్డి ప్రదానం చేయనున్నారు. సుబ్బారావును వినుకొండ, జర్నలిస్టులు ఫొటోగ్రాఫర్లు, వంగపల్లి బ్రహ్మయ్య, శ్యామ్, సతీష్, గురుబ్రహ్మం, వెంకట్రావు, మల్లికార్జునరావు, శ్రీనివాసరావు, నాగేశ్వరావు, మోహన్, గోపి అభినందించారు.

ఘనంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పుట్టిరోజు వేడుకలు

కేకును కట్ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి సత్తెనపల్లి టౌన్

ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పుట్టినరోజు సందర్భంగా 'ప్రజాశక్తి' ప్రచురించిన ప్రత్యేక సంచికను కన్నా లక్ష్మీనారాయణ మంగళవారం స్థానిక గ్రాండ్ వెంకటేశ్వర రెసిడెన్సీలో టిడిపి నాయకులు, కార్యకర్తలు మధ్య ఆవిష్కరించారు. తన పుట్టినరోజును పురస్కరించుకొని పలు సేవ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. అందులో భాగంగా రెసిడెన్సీ ఆవరణలోనే ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని నాయకులు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరైన కన్నా లక్ష్మీనారాయణకు శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు బాణసంచా పేల్చి సంతోషాన్ని వ్యక్తం చేశారు. తొలుత నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కన్నా లక్ష్మీనారాయణ కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఏలినేడి రామస్వామి, నాయకులు డి.నాగేశ్వరావు, కె.వెంటేశ్వరావు, ఎ.సాంబయ్య, సయ్యద్ పెదకరీముల్లా పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థినులకు పుస్తకాలు

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

మండలంలోని రామకృష్ణాపురం బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు నోటు పుస్తకాలు, పెన్నులను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పంపిణీ చేశారు

విద్యార్థినులకు నోట్ పుస్తకలు పంపిణీ చేస్తున్న కన్నా

విద్యార్థులందరూ కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గురుకుల పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎ.అమరేశ్వరరావు, నందిగామ సర్పంచ్ బి.రమాదేవి, ప్రిన్సిపాల్ శైలజ పాల్గొన్నారు.

వందరోజుల్లో 3 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం నాగలక్ష్మి - తెనాలి డంపిగ్‌యార్డు, జగనన్న కాలనీలు పరిశీలన

ప్రజాశక్తి - తెనాలి

జిల్లా కలెక్టర్ ఎం.నాగలక్ష్మి మంగళవారం పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. తొలుత నేరుగా పట్టణంలోని బుర్రిపాలెం రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డ్‌ను ఆమె పరిశీలించారు. ఇటీవల స్థానికులు కొందరు డంపింగ్ యార్డ్ ద్వారా ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుంటూరు ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి తీసుకువెళ్లిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె డంపింగ్ యార్డును,దానిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను పరిశీలించారు. పేరుకుపోయిన చెత్తాచెదారం తరలింపు విషయమై అధికారులతో మాట్లాడారు. రూరల్ గ్రామం పెదరావూరులో జగనన్న కాలనీ లేఅవుట్‌ను ఆమె పరిశీలించారు. అక్కడ స్థానికులు ఆమె దృష్టికి తెచ్చిన సమస్యలు విన్నారు. ఈ ఏడాది డిసెంబర్లోగా జగనన్న కాలనీలలో నిర్మాణం పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. తదుపరి పురపాలక సంఘ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలను కమిషనర్ ద్వారా తెలుసుకున్నామన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ విషయంలో జాగ్రత్త వహించాలని, తరచుగా మురుగు కాలవలను శుభ్రం చేయించాలని ఆదేశించినట్లు చెప్పారు. సచివాలయం సిబ్బంది తాగు నీటి నాణ్యతను నిరంతరం పరిశీలించడం ద్వారా కొన్ని సమస్యలను అధిగమించవచ్చునన్నారు. టౌన్ ప్లానింగ్ రెవెన్యూ విభాగాల ద్వారా పురపాలక సంఘానికి ఆదాయం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో పనులకు సంబంధించి పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా పురపాలక సంఘానికి ఆదాయం చేకూరేలాగా చర్యలు తీసుకోవాల్సిఉందన్నారు. తెనాలి, గుంటూరులో మొత్తంగా 10 అన్న క్యాంటీన్లను ఈనెల 16న ప్రారంభించినట్లు చెప్పారు. జగనన్న కాలనీలు రానున్న 100 రోజులలో మూడువేల గృహాలను పిఎంఎవై పథకం ద్వారా పూర్తిచేయాలని ఆదేశించినట్లు చెప్పారు. ఆమె వెంట సహాయ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జనార్ధన్, సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్, కమిషనర్ బి శేషన్న వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

పెదరావూరు జగనన్న కాలనీ పరిశీలిస్తున్న కలెక్టర్

జిఎంసి కమిషనర్‌గా పులి శ్రీనివాసులు నేడు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా నియమితులైన పులి శ్రీనివాసులు నేడు బాధ్యతలు స్వీకరించనున్నారు. చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తూ జిఎంసి కమిషనర్‌గా నియమితులయ్యారు. ప్రకాశం జిల్లాకు చెందిన ఆయన 2017లో కన్ఫర్డ్ ఐఎఎస్ హోదా పొందారు. గతంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్‌గా, గుంటూరు జిల్లాలో డిప్యూటీ కలెక్టర్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, డిఆర్‌ఒగా, జిఎంసి అడిషనల్ కమిషనర్‌గా, డ్వామా, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా, విధులు నిర్వహించారు. ప్రకాశం, జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లాల్లోనూ వివిధ బాధ్యతలు నిర్వహించారు.

ఇన్‌ఛార్జి కమిషనర్ హరికృష్ణకు మేయర్ అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర ఇంచార్జి కమిషనర్‌గా హరికృష్ణ అనతికాలంలోనే అందరి మన్ననలు పొందారని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. నగర కమిషనర్ (ఎఫ్‌ఏసి)గా రిలీవ్ అవుతున్న ఎస్.హరికృష్ణ అభినందన సభ మంగళవారం జిఎంసి కౌన్సిల్ హాల్లో అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అతి తక్కువ కాలంలో పెండింగ్‌లో ఉన్న అనేక ఫైల్స్ పరిష్కారానికి చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వనమా బాలవజ్రబాబు, షేక్ సజిలా, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకటకష్ణయ్య, ఎస్‌ఈ శ్యాంసుందర్, సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్, ఎంహెచ్‌ఓ మధుసూదన్, కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొని హరికష్ణకు పూల బొకేలు, శాలువాలు అందించి అభినందించారు.

హరికృష్ణను అభినందిస్తున్న మేయర్, తదితరులు

ఉర్దూ ఉపాధ్యాయుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

ప్రజాశక్తి-గుంటూరు

ఉర్దూ ఉపాధ్యాయుల సమస్యలపై మైనార్టీ టీచర్స్ అసోసియేషన్ నాయకులు మంగళవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయుల పనిసర్దుబాటు ప్రక్రియలో భాగంగా ఉర్దూ, తెలుగు సమాంతర సెక్షన్లు ఉన్న స్కూల్స్‌లో కేడర్ స్ట్రెంగ్త్ వేర్వేరుగా చూడాలని, ఉర్దూ స్కూల్స్‌లో విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తిని తగ్గించాలని, ఉర్దూ, ఇంగ్లీషు మీడియం నడుస్తున్న స్కూల్స్‌లో వర్క్ అడ్జస్ట్‌మెంట్ వేర్వేరుగా చూడాలని, ఉన్నత పాఠశాలల్లో పండిట్ పోస్టులు కొనసాగించాలని పలు సమస్యలను వినతిపత్రంలో పేర్కొన్నారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలపై పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రెటరీ కోనా శశిధర్, కమిషనర్ విజయరామరాజుకు ఫోన్ ద్వారా సమస్యలు తెలియజేశారు.ఆయా పరిష్కారానికి కృషి చేస్తానని నసీర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంటిఎ రాష్ట్ర అధ్యక్షులు, షేక్.కలీం, జిల్లా అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు షబ్బీర్, సయ్యద్ ఇషాక్, ఎండి ఖాసిం, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నసీర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంటిఎ నాయకులు

లోకేష్‌కు రాజధాని పారిశుధ్య కార్మికుల వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి

మంత్రి నారా లోకేష్‌ను రాజధాని ప్రాంత పారిశుధ్య కార్మిక సంఘం నేతలు మంగళవారం కలిశారు. మున్సిపల్, పారిశుధ్య కార్మికుల సమస్యలపై అర్జీలు అందజేసి సమస్యలు వివరించారు. కార్మికుల సమస్యలపై సానుకూలంగా మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం.రవి మాట్లాడుతూ రాజధాని గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులందర్నీ అవుట్సోర్సింగ్ కార్పొరేషన్‌లోకి తీసుకొని వారి జీతాలను పెంచే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. రాజధానిలో భూమిలేని పేదలకు ఇచ్చే సామాజిక పెన్షన్‌ను రాజధాని గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు గతంలో టిడిపి ప్రభుత్వం ఇచ్చిందని,వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులకు ఇచ్చే సామాజిక పెన్షన్‌ను నిలిపివేసిందని అనేకసార్లు అర్జీలు అందజేసినప్పటికీ గత ప్రభుత్వంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోలేదని టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నేపథ్యంలో గతంలో కార్మికులకు ఇచ్చిన సామాజిక పెన్షన్‌ను పునరుద్ధరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాజధానిలో అభివృద్ధి పనులు ప్రారంభమైన నేపథ్యంలో పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని, గతంలో ఉన్న పారిశుధ్య కార్మికులు వివిధ కారణాలతో మానివేయడంతో ఉన్న కార్మికులపై పని భారం పెరిగి ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు చెరుకూరి సుశీల, రాజధాని ప్రాంత మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్యదర్శి తోకల బాబు, నాయకులు లేళ్ల సుఖవేణి, ఓసూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఉద్యోగుల సర్వీసు రెగ్యులేషన్ మార్చేక్రమంలో యూనియన్ నాయకులను సంప్రదించాల్సిన ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడం సమంజసం కాదని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జె శ్యామ్ అన్నారు. మంగళవారం సిఐటియు అనుబంధ సంఘం ఎపి యునైటెడ్ విలేజ్ అండ్ వార్డ్ హెల్త్ సెక్రెటరీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనరల్ బాడి సమావేశం స్థానిక సిఐటియు ప్రజాసంఘాల కార్యాలయంలో పి శ్యామల అధ్యక్షతన జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు జె శ్యామ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచీవాలయాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందిని ఇతర శాఖలకు బదిలీ చేయాలన్న అనాలోచన ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలన్నారు. సమావేశం అనంతరం నూతన కమిటిని ఎన్నుకున్నారు. తెనాలి పట్టణ అధ్యక్షులుగా పి శ్యామల ఉపాధ్యక్షులుగా జంషెడ్ బేగం, కార్యదర్శిగా పి సునీత, సహాయ కార్యదర్శిగా ఎన్ సునీత, కమిటి మెంబరుగా వి అనిత ఎన్ని కయ్యారు. సిఐటియు నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్, షేక్ హుస్సేన్ వలి నూతన కార్యవర్గాన్ని అభినందించి తమ సందేశాన్నిచ్చారు.

రమేష్ హాస్పిటల్స్ 36వ వార్షికోత్సవాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :36 ఏళ్లుగా రమేష్ హాస్పిటల్ అత్యున్నత వైద్య విధానాలతో ప్రజలకు వైద్య సేవలు అందిస్తుందని హాస్పిటల్ ఎండి డాక్టర్ రమేష్ బాబు అన్నారు. అత్యున్నత నాణ్యమైన వైద్య సేవలందించే మేయో క్లినిక్, క్లివ్ లాండ్ క్లినిక్ ల స్ఫూర్తితో ప్రత్యేకమైన వెల్ నెస్ సెంటర్లను ఏర్పాటు చేయాలనీ భావిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే అమరావతి రాజధాని ప్రాంతంలో క్వాటర్నరీ కేర్ హాస్పిటల్ ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రమేష్ బాబు వెల్లడించారు. రమేష్ హాస్పిటల్ 36 వ వార్షికోత్సవం విజయవాడ బందరు రోడ్డులోని ఓ హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు, సిబ్బందితో హాస్పిటల్ ఎండి డాక్టర్ పోతినేని రమేష్ సమావేశమై సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోగులకు వైద్య సేవే లక్ష్యంగా హాస్పిటల్ ను ఏర్పాటు చేసి అనేక మందికి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. విజయవాడ, గుంటూరు, ఒంగోలు లో 925 పథకాలతో మల్టి సూపర్ స్పెషలిటీ సేవలు అందిస్తున్నామని అన్నారు. 1988 లో ఆసుపత్రి ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు నూతన ఒరవడితో ముందుకు వెళ్తున్నామని అన్నారు. గోల్డెన్ అవర్ కాన్సెప్ట్‌ను తీసుకువచ్చి ప్రజల్లో గుండె జబ్బులపై అవగాహనా తీసుకువచ్చామని పేర్కొన్నారు. రమేష్ హాస్పిటల్ అంటే కార్డియాలజీ అనే అపోహ ఉండేదని కానీ తాము అన్ని వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు.



చుక్కా శంకర్‌కు మాతృవియోగం

ప్రజాశక్తి-గుంటూరు

చుక్కా ఎలిశమ్మ (ఫైల్)

ప్రజాశక్తి ఎడివిటి జిల్లా ఇన్‌ఛార్జి చుక్కా శంకర్ తల్లి చుక్కా ఎలీశమ్మ (69) మంగళవారం మృతి చెందారు. రెండ్రోజుల క్రితం గుండె సంబంధిత సమస్యతో గుంటూరు జిజిహెచ్‌లో చేరి చికిత్స పొందుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం హార్ట్ స్ట్రోక్ రావటంతో మరణించారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తాడికొండ మండలం, మోతడకలోని వారి స్వగృహంలో నేడు ఉదయం 11 గంటలకు అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. చుక్కా ఎలిశమ్మ మృతికి సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు సంతాపాన్ని తెలిపారు. కుమారుడు చుక్కా శంకర్ గత అనేక సంవత్సరాలుగా ప్రజాశక్తి సంస్థలో ముఖ్య బాధ్యునిగా పనిచేస్తున్నారని, కుటుంబం కూడా అభ్యుదయ భావాలు కలిగి ఉందని తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ముగిసిన రామమోహన్‌రెడ్డి అంత్యక్రియలు

ప్రజాశక్తి-తాడేపల్లి

రాజధానిలో భాగమైన పెనుమాక గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు, వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ అధ్యక్షులు కళ్లం రామమోహన్‌రెడ్డి అంత్యక్రియలు మంగళవారం పెనుమాకలో జరిగాయి. రామ్మోహన్‌రెడ్డి భౌతిక కాయంపై సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివ శంకర రావు, సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, డివిజన్ నాయకులు ఎస్‌కె ఎర్రపీరు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామ్మోహన్ రెడ్డి అంత్యక్రియలలో సిపిఎం నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసకుమారి, ఎస్‌కె ఖాదర్ బాబా, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు కళ్లం రాజశేఖర్‌రెడ్డి, సిపిఎం, సిపిఐ, టిడిపి, వైసిపి నేతలు పాల్గొన్నారు.

స్కూల్, కాలేజి బస్సులలో ఆర్‌టిఒ తనిఖీలు

ప్రజాశక్తి-గుంటూరు

వివిధ విద్యా సంస్థలకు చెందిన స్కూల్స్, కాలేజి బస్సులలో ఆర్‌టిఒ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. వివిధ రకాల ఉల్లంఘనలకు పాల్పడిన 53 బస్సులపై కేసులు నమోదు చేశారు. వీటిలో ఫిట్నెస్ లేకుండా తిరుగుతున్న వాహనంపై 1 కేసు, ఇన్సూరెన్స్ లేనందున 2 కేసులు, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోటంపై 5 కేసులు, పన్ను చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలపై 4, పర్మిట్ నిబంధనలు ఉల్లంఘనకు సంబంధించి 26 కేసులు, పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించినందుకు 15 కేసులు నమోదు చేశారు. ఫిట్నెస్ లేని వాహనాలు రోడ్లపైకి అనుమతి లేదని, విద్యార్థులను చేరవేయటానికి వినియోగించకూడదని గుంటూరు ఉపరవాణా కమిషనర్ షేక్.కరీం స్పష్టం చేశారు.

చిరుద్యోగులపై వేధింపులు ఆపాలి

ప్రజాశక్తి - పొన్నూరు

మధ్యాహ్న భోజన పథకం కార్మికులపై వేధింపులు ఆపాలని మధ్యాహ్న భోజన పథకం యూనియన్ సిఐటియు జిల్లా గౌరవాధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పొన్నూరు లోని సిఐటియు కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథకం యూనియన్ మండల అధ్యక్షులు విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినప్పుడల్లా చిరుద్యోగులపై రాజకీయ వేధిం పులు పాల్పడటం ప్రభుత్వాల బాధ్యతారాహిత్యానికి నిదర్శమని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, పెరుగుతున్న ధరల కారణంగా కార్మికుల జీతాలు, విద్యార్థుల మెనూ చార్జీలు పెంచాలని కోరారు. సమావేశ అనంతరం సిఐ టియు కార్యాలయం నుండి ఎంఈఓ కార్యాలయం వరకు ప్రద ర్శన నిర్వహించి అనంతరం ఎంఈఓ కు వినతిపత్రం అంది ంచారు.

మాట్లాడుతున్న డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి, ఆయన కూతురు

స్వాతంత్ర్య పర్వదినాన ఉచితవైద్యం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ప్రతిఒక్కరూ గుర్తించుకోవాలని కొండవీడు ఇఎన్‌టి హాస్పిటల్ అధినేత డాక్టర్ కంజుల జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నరసరావుపేట పట్టణం గుంటూరు రోడ్డులోని హాస్పిటల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ పర్వదినాలైన గణతంత్ర,స్వాతంత్ర్య, గాంధీ జయంతి సందర్భంగా తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో 24 ఏళ్లుగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తుట్లు పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రేపు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం తమ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఉచిత మెగా వైద్య శిబిరం లో చెవి, ముక్కు, గొంతు, బిపి, షుగర్, వ్యాధులకు ఉచితం గా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. వినికిడి లోపం ఉన్న వారికి చెవిటి మిషన్ 30 శాతం రాయితీపై అందిస్తామన్నారు. వైద్య శిబిరంలో ముక్కు చెవి గొంతు తల మెడ శాస్త్ర చికిత్స నిపుణురాలు డాక్టర్ కంజుల శ్రీ వర్షిణి, డాక్టర్ పి రామ్ మోహన్ రెడ్డి, డాక్టర్ సుదీర్ చంద్ర, డాక్టర్ నాగేశ్వరరావు, ఆడియాలజిస్ట్ లు భూలక్ష్మీ, మణికంఠ, రవి కుమార్ తదితరులు పాల్గొని వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని పల్నాడు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అనుమతులు లేని వెంచర్లను అడ్డుకోవాలి

ప్రజాశక్తి - తాడికొండ

మండలంలో కొందరు వ్యాపారులు అనుమతులు లేకుండా వెంచర్లు వేస్తూ రూ.లక్షల్లో ఆదాయం అర్జిస్తున్నారని, వారిని కట్టడి చేయాలని ఎంపిటిసి కంచర్ల సాంబశివరావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ మోతడక గ్రామ చుట్టుపక్కల అనుమతులు లేకుండా వెంచర్లు వేస్తూ రూ.లక్షల్లో ఆదాయాలు అర్జిస్తున్నారని, కనీసం పదిశాతం స్థలాన్నీ పంచాయతీకి అప్పగించడం లేదని అన్నారు. అలాంటి వెంచర్ల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. సిఆర్‌డిఏ అనుమతులు లేకుండా ఎల్‌పి నెంబర్లు లేకుండా ఇష్టానుసారంగా అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారని వెల్లడించారు. 18 సంవత్సరాల నిండకుండానే బాలికలకు వివాహాలు జరుగుతున్నట్లు తమ దష్టికి వచ్చిందని, వారిని చైతన్యవంతం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి తాళ్ల భాగ్యలక్ష్మి ఎంపిడిఓ అత్తోట దీప్తి, తహసీల్దార్ కె.నాసరయ్య, సిడిపిఓ ప్రసన్నాంబ,అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పారిశుధ్యం, చెత్త సేకరణపై అవగాహన

ప్రజాశక్తి - ఈపూరు

మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపిడిఓ కార్యాలయంలో పారిశుధ్యం చెత్త సేకరణపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రమైన ఈపూరు పంచాయతీలోని డంపింగ్ యార్డును ఎంపిడిఓ ఏవి రంగనాయకులు, పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తడి, పొడి చెత్త సేకరణ వర్మీ కంపోస్ట్ తయారీ విధానంపై క్లాప్ మిత్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఓ రవికుమార్, పంచాయతీ విస్తరణాధికారి జి.వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పాడి రైతులు తప్పుడు ప్రచార ఉచ్చులో పడొద్దు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పాడిరైతులు వైసిపి చేస్తోన్న తప్పుడు ప్రచారాల ఉచ్చులో పడొద్దని ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక 11వ వార్డు పరిధిలోని మానుకొండవారిపాలెంలో సంగం డెయిరీ పాడి రైతులకు రూ.8.64లక్షలు ప్రోత్సాహకాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి, ధూళిపాళ్ల నరేంద్ర మీద కక్షతో వైసిపి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. వైసిపి పభుత్వం హయాంలో సంగం డెయిరీని ఎన్నివిధాలుగా ఇబ్బంది పెట్టాలని చూశారో అంతా గమనించారన్నారు. సంగం డెయిరీని కాపాడిన నాయకుడు, ఛైర్మన్ ధూళిపాళ్ల నరేం ద్ర అని అభినందించారు. పాల దిగుబడి పెంచేందుకు ఊరూరా గడ్డిక్షేత్రాలు ప్రారంభించాలని ఇటీవలే ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. టిడిపి ప్రభుత్వం రాగానే చిలకలూరిపేటలో కాల్వల శుభ్రం చేయించడం, దోమెల బెడద లేకుండా ఫాగింగ్, మంచినీటి సమస్య పరిష్కారానికి, దీపాల ఏర్పాటుకు రూ.90 లక్షల

సంగం డెయిరీ పాడి రైతులకు బోనస్ పంపిణీ చేస్తున్న దృశ్యం

నిధులు విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. మానుకొండవారి పాలెం లో ఓవర్‌హెడ్ ట్యాంక్ పడిపోయే దశలో ఉందని స్థానికుల చెప్పారని, తక్షణమే ఆ పథకాన్ని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. దాని నిర్మాణం పూర్తిచేస్తే ఒకరోజు అటో ఇటో నిధులు విడుదల చేస్తారన్నారు. త్వరితగతిన పాత ట్యాంక్ కూల్చివేసి శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులు పాల ఉత్పత్తిదారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - యడ్లపాడు

వాతావరణానికి అనుగుణంగా, ఆధారంగా వ్యవసాయాన్ని మార్చుకొనేదిశపై రైతులు అవగాహన కలిగి ఉండాలని డిడిఎ ఎం.శివకుమార్, ఏఓ డి.ప్రవీణ్ పేర్కొన్నారు. మండలంలో స్థానిక లింగారావుపాలెం గ్రామంలో రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ సాగులో భాగంగా ఎరువులను మోతాదుకు మించి వాడకూడదన్నారు. లేకుంటే నైట్రస్ ఆక్సైడ్ ఆవిరై వాతావరణంలో కలిసిపోతుందన్నారు. ప్రస్తుతం పత్తిసాగు చేస్తున్న రైతులు వాడాల్సిన ఎరువుల మోతాదు గురించి తెలియజేశారు. పత్తిలో నత్రజని, పొటాష్ ఎరువులను 30, 60, 90రోజులకు మాత్రమే వేయాలని సూచించారు. అనంతరం రైతులు గులాబీరంగు పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి, సమగ్ర యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. ప్రస్తుతం సాగుచేసిన పత్తి పైరు 30నుంచి 45రోజులదశలో ఉన్నందున గులాబీరంగు పురుగు ఉనికిని గమనించటానికి ఒక ఎకరానికి నాలుగు నుంచి ఎనిమిది లింగాకర్షక బుట్టలను అమర్చి వరుసగా బుట్టలో మూడురోజులు రోజుకు ఎనిమిది రెక్కల పురుగులను గమనించినట్లైతే సస్యరక్షణా చర్యలలో భాగంగా ప్రొఫెనోఫాస్ 2ఎంఎల్ లేదాక్వినాల్‌ఫాస్ 2.5ఎంఎల్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని పేర్కొన్నారు. అలాగే సింథటిక్ పైరిత్రాయిడ్ మందులను ప్రసుతత పత్తిపంటకు పిచికారి చేయరాదన్నారు. లేనిపక్షంలో రసం పురుగు ఉధృతి పెరుగుతోందన్నారు. అలాగే గ్రామంలో మిరపసాగు చేసిన రైతులకు ఐదు కిలోల విఎఎంను వంద కేజీల పసుపుల ఎరువుతో కలిపి వేసినట్లయితే ఎండ తెగులు నివారణ అవుతుందన్నారు. మాగాణి సాగుచేయు రైతులకు జెజిఎల్ 384రకానికి బదులుగా ప్రత్యామ్నాయ వరి వంగడాలైన ఎంటిఏ 1224, కెఎన్ఎం 1638, ఎన్ఎల్ఆర్ 34449 రకాలను వేసుకోవచ్చన్నారు. అదే దిగుబడి గింజ నాణ్యత కలిగి ఉంటాయన్నారు. రైతులు తాము సాగు చేస్తున్న పంట వివరాలను ఇ-పంట ప్రక్రియ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. నమోదు ఫలింగా ఎంఎస్‌పి క్రాస్ ఇన్సురెన్సు వంటి సదుపాయాలు వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఇ-పంట నమోదును రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సరితా, గ్రామ వ్యవసాయాధికారి ఎస్‌కె.హరరాబి, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అవయవదానంతో పలు కుటుంబాలలో వెలుగు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

అవయవదానం కార్యక్రమాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అర్బన్ సిఐ ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో 'అవయవదానం చేయండి-ప్రాణదాతలు కండి' అనే కరపత్రాలను సిఐ ప్రభాకర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పలురకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి అవయవ మార్పిడి అనివార్యమవుతుందన్నారు. అలాంటి వారిని అవయవ దానంతో కాపాడవచ్చని పేర్కొన్నారు. అన్నింటినీ కృత్రిమంగా తయారు చేయలేరని వివరించారు. నేడు జరుగుతున్న రహదారి ప్రమాదాలలో అనేక మంది మరణిస్తున్నారని, వారందరూ ఏదోఒక అవయవం పాడుకావడంతోనే చనిపోతున్నారని అన్నారు. అంతేగాక సాధారణ మరణాలు సంభవించినప్పుడు కొన్ని అవయవాలను దానం చేయవచ్చన్నారు. దానికి ముందస్తుగా సిద్ధపాటు ఉండాలన్నారు. ఈ అవగాహనను కల్పించిన వాసవీ క్లబ్ సేవలు అభినందనీయమన్నారు. క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు మాట్లాడుతూ తాము చేపట్టిన ప్రచారంతో స్పందించిన కొందరు అవయవదానం చేసేందుకు ముందుకు వచ్చి అంగీకారపత్రాలను తమకు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు మేడం నాగేశ్వరరావు, వెలుగూరి వెంకటేశ్వర్లు, తిరువీధి వెంకటనాగేశ్వరరావు, చుండూరు సత్యనారాయణ, పందిరి నరసింహారావు, బచ్చు రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

15న మెరిట్ విద్యార్థులకు క్యాష్ అవార్డ్స్

ప్రజాశక్తి - మాచర్ల

ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన మెరిట్, పేద విద్యార్థులకు ప్రతిభాపురస్కార నగదు బహుమతులు అందజేయనున్నట్లు ఆర్యవైశ్య అఫిషియల్స్ ఆఫ్ ప్రొఫెషనల్ అసోసియేషన్(ఆవోపా) విద్యానిధి అధ్యక్షులు జెవికెఎస్ ప్రసాద్, అధ్యక్ష, కార్యదర్శులు రాచమడుగు ప్రసాద్, ఓరుగంటి చెన్నకేశవరావులు పేర్కొన్నారు. ఈ నెల 15న సాయంత్రం స్థానిక శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం ఆవరణలో ఈ బహుమతులు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమావేశానికి ఆవోపా రాష్ట్ర అధ్యక్షులు తడవర్తి రాంబాబు, ఎంపిడిఓ కె సరోజనీదేవి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్‌కుమార్, సూరే యల్లమంద, కజ్జం సైదయ్య, మాశెట్టి వెంకటేశ్వర్లు,ఆత్మకూరి పూర్ణచంద్రరరావు, గుడిపాటి నాగశేషు, పరిటాల ధనలక్ష్మీ, పోలిశెట్టి పిచ్చయ్య విచ్చేయనున్నటఉల పేర్కొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుక

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి జన్మదినరోజును మంగళవారం వేడుకగా నిర్వహించారు. స్థానిక రఘురామానగర్లోని తన నివాసంలో కొందరు నాయకులు, అభిమానులు ఆయనను కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, అభిమానుల మధ్య ఆయన జన్మదిన కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఆయనను కలసిన వారిలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు జె.లక్ష్మీనారాయం, కేబిజీఆర్ ప్రసాద్, ఎ.పభుదాస్ పలువురు నాయకులు, అభిమానులు ఉన్నారు.

సుస్థిర పర్యావరణ స్థాపనే ధ్యేయం

ప్రజాశక్తి-ఈపూరు

క్షీణించిన అడవులను పునరుజ్జీవింపచేయడమే లక్ష్యంగా, సుస్థిరమైన పర్యావరణ వ్యవస్థను స్థాపించడమే ధ్యేయంగా భారత ప్రభుత్వం పనిచేస్తోందని ప్రోగ్రాం స్టేట్ అసోసియేట్ మారపల్లి ప్రణీత్‌వర్మ అన్నారు. మంగళవారం ఈపూరు పంచాయతీ కార్యాలయంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుస్థిర పర్యావరణ స్థాపన కోసం అటవీయేతర ప్రదేశాలలో చెట్ల పెంపకం కార్యక్రమాన్ని కేంద్రప్రభుత్వం చేపట్టిందన్నారు. అనంతరం ఆగ్రో ఫారెస్ట్రీ పద్ధతుల ద్వారా ఉత్తమ నర్సరీ నిర్వహణ, నాణ్యమైన ఉద్యానవన మొక్కలు, అడవిజాతి మొక్కలను వ్యవసాయ భూమిలో పెంచడం ద్వారా పొందే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఏవి.రంగనాయకులు, ప్రకృతి వ్యవసాయ ప్రతినిధులు భాస్కరరావు, ప్రకాష్ రావు పాల్గొన్నారు.

ప్యాసింజర్‌కు హాల్టు కల్పించాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

రేపల్లె నుండి సికింద్రాబాద్ వెళ్లే ప్యాసింజర్ రైలుకు పెదకూరపాడులో హాల్ట్ కల్పించాలని అరసం రాష్ట్ర కార్యదర్శి కె.శరశ్చంద్ర జ్యోతిశ్రీ, జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి శేషారావు కోరుతూ సంతకాల సేకరణ చేపట్టారు. మంగళవారం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లగడపాడు, పెదకూరపాడు, గారపాడు, హుస్సేనగరంలో ఉద్యమంలా సంతకాల కార్యక్రమం నిర్వహించారు. దీనికి సామాన్య ప్రజల నుండి వ్యాపారులు దాకా, కార్మికుల నుండి కర్షకులు దాకా, ప్రైవేటు ఉద్యోగుల నుండి ప్రభుత్వ ఉద్యోగుల దాకా పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపల్లె సికింద్రాబాద్ ప్యాసింజర్ రైలు పెదకూరపాడు లో గతంలో హాల్టు ఉండేదని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ రైలు పెదకూరపాడులో హల్ట్ ఎత్తివేశారు. రైల్వే రికార్డులు ప్రకారం పెదకూరపాడు రైల్వే స్టేషన్ నుండి సికింద్రాబాద్ కు రోజుకు సగటున 125 మంది ప్రయాణించినట్లు తెలుస్తుంది. మరలా ఆ ట్రైన్ కి హాల్టు కల్పించాలని,పల్నాడు ఎక్స్ప్రెస్ ను కూడా నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు శ్రీనివాసరావు, మంచాల బాబు, కంకణాల అంకమ్మరాజు, తాళ్లూరు సాగర్ బాబు, చేకూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్‌ను పరిశీలించిన నగర కమిషనర్

ప్లాంట్‌ను పరిశీలిస్తున్న కమిషనర్, అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు : సౌర విద్యుత్ వినియోగం ద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటు పాటు, ఖర్చులు కూడా తగ్గించుకొని ఆదాయం పెంచుకునే అవకాశం ఉందని నగర కమిషనర్ (ఎఫ్ఏసి) ఎస్.హరికష్ణ తెలిపారు. మంగళవారం సంగం జాగర్లమూడి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌పై ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ప్లాంట్‌ని కమిషనర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యునిడో సహకారంతో 2 ఎకరాల్లో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. షుమారు రూ.4.75 కోట్లతో 500 కిలోవాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ రోజుకి సరాసరి 2వేల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తుం దన్నారు. జాగర్లమూడి నుండి గుంటూరు నగరానికి తాగు నీరు సరఫరా చేసే మోటార్ల రన్నింగ్ కోసం రోజుకి 650 నుండి 1300 యూనిట్లను వినియోగించుకొని మిగిలిన యూనిట్లను గ్రిడ్‌కు విక్రయిస్తున్నట్లు చెప్పారు. సోలార్ ప్లాంట్ వలన ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ని మోటార్ల రన్నింగ్‌కు వినియోగించడం ద్వారా రోజుకి షుమారు రూ.12,350 ఖర్చులు తగ్గుతున్నట్లు వివరించారు. మిగిలిన విద్యుత్ విక్రయం ద్వారా రోజుకి షుమారు రూ.4,555 ఆదాయం వస్తుందని పెర్కొన్నారు. ప్లాంట్ నిర్వహణను కాంట్రాక్ట్ సంస్థే 15 ఏళ్లు చూస్తుందని, మరో 10 ఏళ్లు పొడిగించుకునే అవకాశం ఉందన్నారు. సోలార్ విద్యుత్ ప్లాంట్‌ల వలన బహుళ ప్రయోజనాలు ఉంటా యని, రానున్న కాలంలో జిఎంసి ఖాళీ స్థలాల్లో ప్లాంట్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.పర్యటనలో ఈఈ కొండారెడ్డి, డిఈఈ శ్రీధర్ లతో కలిసి కమిషనర్ పరిశీలించారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి

రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు రావూరి రమేష్ బాబు

ప్రజాశక్తి-తాడేపల్లి, తాడేపల్లి రూరల్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని రోటరీ క్లబ్ తాడేపల్లి అధ్యక్షులు రావూరి రమేష్‌బాబు అన్నారు. మంగళవారం వన మహోత్సవం సందర్భంగా తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని కుంచనపల్లి గీతాంజలి స్కూల్లో, సిఎస్ఆర్ కళ్యాణ మండపం రోడ్లో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి, గీతాంజలి స్కూల్ సంయుక్త సహకారంతో విద్యార్థులతో కలసి 200 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు రావూరి రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. భావితరాల మనుగడకు మొక్కలను నాటి పెంచాల్సిన అవసరం ఉందని, పచ్చదనం పెంపొందించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. కాలుష్య రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. మొక్కల పెంపకం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతన్నారు. వాతావరణం కాలుష్యం అరికట్టడానికి సకాలంలో వర్షాలు పడాలంటే తప్పనిసరిగా మొక్కలు నాటాలన్నారు. రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి కార్యదర్శి సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మొక్కలను పెంచడం ద్వారా వచ్చే ఆక్సిజన్ మనిషి జీవితానికి ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ అన్నే రత్న ప్రభాకర్, అసిస్టెంట్ గవర్నర్, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి కోశాధికారి రవీంద్రారెడ్డి, మున్నంగి వివేకానందరెడ్డి, కాట్రగడ్డ శివన్నారాయణ, శెట్టి రామకృష్ణ, జంగాల వెంకటేష్, చొప్పర బుల్లిబాబు, శ్రీలత, కొండేపాటి నరేంద్ర, శంకర్ శెట్టి రమేష్, జొన్న రాజేష్, జొన్న కిషోర్, పలగాని శ్రీకాంత్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి సీకే గర్ల్స్ హైస్కూల్ ఆవరణలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎన్ బాబురావు హాజరై మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం అరికట్టడానికి, సకాలంలో వర్షాలు పడటానికి తప్పనిసరిగా మొక్కలు నాటా లన్నారు. రోటరీ డిస్ట్రిక్ట్ 3150 పబ్లిక్ ఇమేజ్ కో-చైర్మన్ ఇసునూరి అనిల్ చక్రవర్తి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ తో పాటు విద్యార్థులలో మొక్కలు పెంపకం పై అవగాహన కల్పించే ఉద్దేశంతో కాలేజీ ఆవరణలో మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు గాజుల శ్రీనివాసరావు, హైస్కూల్ కమిటీ అధ్యక్షులు సిహెచ్ కళ్యాణ్ కుమార్, ఇన్చార్జ్ హెచ్‌ఎం వి తనూజ, రోటరీ డైరెక్టర్లు కాపరౌతు సుందరయ్య, కౌతరపు వేణుగోపాల్, కెవిఎస్ ప్రకాశరావు, ఉడతా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవా అవార్డుకు రహిమాన్ ఎంపిక

ప్రజాశక్తి -పొన్నూరు

పొన్నూరు పట్టణానికి చెందిన స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ షేక్ హబీబుర్ రహిమాన్ పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ అవార్డును గుంటూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగే అవార్డుల పంపిణీ సభలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అందుకోనున్నారు. హబీబుర్ రహిమాన్ 1984లో పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా చేరారు. విశాఖ జిల్లా అనకాపల్లి, గుంటూరు జిల్లా తెనాలి, చెరుకుపల్లి, చేబ్రోలు పోలీస్ స్టేషన్లో ఆయన కానిస్టేబుల్ గా పనిచేశారు. గతంలో ఏఎస్ఐ గా పొన్నూరు రూరల్, తెనాలి పోలీస్ స్టేషన్లో బాధ్యతలు నిర్వర్తించారు. ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికైన స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ రహిమాన్‌ను పొన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ పి.భాస్కర్, పోలీస్ సిబ్బంది, పట్టణ ప్రముఖులు ప్రత్యేక అభి నందనలు తెలియజేశారు.

జెడ్పీ పాఠశాలలో లెఫ్ట్ హ్యాండర్స్ డే

ప్రజాశక్తి - తెనాలి

రూరల్ గ్రామం పెదరావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లెఫ్ట్ హ్యాండర్స్ డే నిర్వహించారు. పాఠశాలలో ఉన్న 20 మంది ఎడమచేతి వాటం కలిగిన విద్యార్థులకు బహు మతులు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని పి సరళ లెఫ్ట్ హ్యాండర్స్ డే ప్రాధాన్యతను వివరించారు. చేతి వాటం మార్చుకోవాల్సిన అవసరం లేదన్నారు. రైట్ హ్యాండర్స్ తో పోల్చితే లెఫ్ట్ హ్యాండర్స్ చేతి రాత అందంగా ఉంటుందన్నారు. పాఠశాలలో 470 మంది విద్యార్థులలో 24 మంది లెఫ్ట్ హ్యాండర్స్ ఉన్నారని వారిలో మంగళవారం పాఠశాలకు హాజరైన 20 మందికి బహుమతులు అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

లెఫ్ట్ హ్యాండర్స్ తో ఉపాధ్యాయులు

సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

స్థానిక సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి టి.లీలావతి మాట్లాడుతూ పిల్లలకు భారత రాజ్యాంగం పట్ల , చట్టాల పట్ల , గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల పట్ల ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. అలాగే చదువుకోవటం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది కట్టా కాళిదాస్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావతి

జాన్సన్ సాహిత్యం వేదాంతాచారికి అంకితం

ప్రజాశక్తి - తెనాలి

ప్రముఖ సినీ మాటల, పాటల రచయిత మోదుకూరి జాన్సన్ సాహిత్యం పై డాక్టర్ తలతోటి పథ్విరాజ్ రచించిన ప్రత్యేక గ్రంధాన్ని రైల్వే ఉద్యోగి పొన్నెకంటి సత్య వేదాంతాచారి జయంతి సందర్భంగా ఆయనకు అంకితం చేశారు. గ్రంథ ప్రతులను సత్య వేదాంతాచారి కుటుంబ సభ్యులకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ పి జోసఫ్ రత్నాకర్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో పి సునీల, ఝాన్సీ లక్ష్మి, విశ్రాంత అధ్యా పకులు పి విజయవర్ధన్, ఎస్ శరత్ వెంకయ్య, ఎస్ మురళీధర్ పాల్గొన్నారు.

పుస్తకాలను అందజేస్తున్న డాక్టర్ పి జె రత్నాకర్

కన్నాకు తులసీ ధర్మచరణ్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పుట్టినరోజు సందర్భంగా గుంటూరులోని ఆయన నివాసంలో మంగళవారం వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ కన్నాను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసంక్షేమానికి నిత్యం పాటుపడే మహెూన్నత వ్యక్తి కన్నా లక్ష్మీనారాయణ అని ధర్మచరణ్ పేర్కొన్నారు. కుల, మత, వర్గాలకు అతీతంగా అందర్నీ అక్కున చేర్చుకొని ముందుకు సాగే ఆయన ప్రయాణం అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు.

విద్యార్థులకు దేశభక్తి గేయాల పోటీలు

ప్రజాశక్తి - తెనాలి రూరల్

రూరల్ పరిధిలోని అంగలకుదురు మాస్టర్ మైండ్ స్కూల్లో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళ వారం దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంగీత విద్వాంసురాలు వజుల లక్ష్మి సునీత, మృదంగం విద్వాంసులు కె.వి రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని పిల్లలకి చిన్న వయసు నుంచే మంచి క్రమశిక్షణ, దేశభక్తి అలవర్చుకోవాలని ఇంటిదగ్గర తల్లిదండ్రులు పిల్లలకి మంచి అలవాట్లు నేర్పించే విధంగా కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. దేశభక్తి గీతాలు పాడిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రావు, పట్టణానికి చెందిన సంగీతం ఉపాధ్యా యులు వి. లక్ష్మి సునీత, మహేష్, స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

పత్తి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం

మినుము, పత్తి పొలాలను పరిశీలించి శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు మండలంలోని జిజి పాలెం లోని పత్తి, మినప పంటలను మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తల డాక్టర్ ఎమ్ నగేష్, డాక్టర్ ఎన్ వెంకటలక్ష్మి పరిశీలించారు. పత్తి పంటలో రసం పీల్చు పురుగు సమస్యను గుర్తించిన శాస్త్రవేత్తల బృందం నివారణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు, ఎకరాకు 10 నుంచి 20 లింగాకర్షక బుట్టలను పెట్టటం వలన పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చని తెలిపారు. మినప పైరును పరిశీలించిన అధికారులు తెల్ల దోమ తాకిడిని గుర్తించారు. వేప నూనె వాడటం, జిగురు రంగు అట్టలు పెట్టడం ద్వారా తెల్ల దోమను అరికట్టవచ్చని అన్నారు. సమగ్ర సస్యరక్షణ పద్ధతులు అవలంబించడం ద్వారా దిగుబడిని పెంచుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని బి సుధారాణి, గ్రామ ఉద్యానవన సహాయకులు ఎ సుధారాణి మరియు రైతులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలను పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని టీడ్కో గృహాల్లో విజిలెన్స్ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. 1728 గృహాలను నిర్మించారు. ఇటీవల కొంతమంది గృహాలు లీకై కారుతున్నట్లుగా అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేశారు. భవన నిర్మాణ నాణ్యత, రోడ్లు, డ్రైనేజీ నిర్మాణా లను యంత్రం ద్వారా తనిఖీలు చేశారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని విజిలెన్స్ అధికారులు తెలిపారు. లబ్ధిదారుల కేటాయించిన గృహాల్లో కూడా అవినీతి కూడా జరిగిందని, దానిపై కూడా ఫిర్యాదులు రావడంతో తనిఖీలు చేసినట్లుగా తెలిపారు. 30 అడుగుల దూరానికి ఒకసారి రోడ్లను తవ్వి నాణ్యతను పరిశీలించారు. ఈ మేరకు పరీక్షకు పంపుతున్నట్లుగా తెలిపారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతినిధులతో పాఠశాల ఉపద్యాయని మౌలాబి

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నాలుగు యూనిట్లు ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక శ్రీ రావి సాంబయ్య పురపాలక బాలుర ఉన్నత పాఠశాలలో 2024 విద్యా సంవత్సరం నుంచి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రారంభిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయని షేక్ మౌలాబి అన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రీజినల్ సెంటర్ తాడికొండలో ఆగస్ట్ 6 నుంచి 12 వరకు జరిగిన బేసిక్ స్కౌట్ మాస్టర్ ట్రైనింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్న స్కౌట్ అండ్ గైడ్స్ అధికారులు పరిశా సర్దార్, మండే శ్రీనివాస్ లను అభినందించారు. వీరిరువురు రెండు యూనిట్లకు స్కౌట్ అధ్యపకులుగా వ్యవహరిస్తారని అన్నారు. కొడాలి గోవర్ధన, పాలకొల్లు కోమలి గైడ్స్ కెప్టెన్లుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి స్కౌట్ రెండు యూనిట్లు, గైడ్స్ రెండు యూనిట్లు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలుగు విభాగంలో విద్యావతికి పీహెచ్‌డి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని తెలుగు విభాగంలో పరిశోధన చేసినందుకు నూతక్కి విద్యావతికి పీహెచ్‌డి డిగ్రీని ప్రధానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. సుధాకర్ తెలిపారు. తాటికొల పద్మావతి సాహిత్యం - పరిశీలనలి అనే అంశంపై విద్యావతి ప్రొఫెసర్ ఇ . మాధవి పర్యవేక్షణలో పీహెచ్‌డిని పూర్తి చేశారని తెలిపారు. ఈ సందర్భ ంగా విభాగం అధ్యాపకులు, పరిశోధకులు, విద్యావతికి శుభాకాంక్షలు తెలియజేశారు.

కొండ్రు సువార్తకు పీహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సోషల్ వర్క్ విభాగంలో కోస్తాంధ్ర తీర ప్రాంతం దళిత మహిళల సామాజిక ఆర్థిక స్థితిగతులు అనే అంశంపై పరిశోధన చేసినందుకు కొండ్రు సువార్తకు పిహెచ్‌డి ప్రధానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. సుధాకర్ తెలిపారు. సువార్తకు పరిశోధన పర్యవేక్షకులుగా ప్రొఫెసర్ కే. ధనలక్ష్మి వ్యవహరించారని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

హిందూ కాలేజీలో సాహిత్య, సాంస్కృతిక పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక హిందూ కళాశాల, స్టెప్ స్వశక్తి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం అంతర్ కళాశాల సాహిత్య-సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. 30 కళాశాలల నుండి 480 మంది విద్యార్థులు క్విజ్, వక్తత్వం, దేశభక్తి గీతాలు, బందనాట్యం పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలను ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ నాయకుల స్పూర్తిని విద్యార్థులలో పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ఈ పోటీలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ముగింపు సభలో ముఖ్యఅతిథిగా భారతీయ విద్యా భవన్ కార్యదర్శి రామచంద్రరాజు పాల్గొని ప్రసంగించారు. విజేతలకు నగదు బహుమతి, సర్టిఫికెట్లను కళాశాల కార్యదర్శి సిహెచ్ రామకష్ణమూర్తి, స్టెప్ ఆఫీసర్ రాధిక అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త పి. అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ పీఎం ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ కెవిఎస్ దుర్గాప్రసాద్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

క్రెడాయ్ గుంటూరు చాప్టర్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

క్రెడాయ్ గుంటూరు చాప్టర్‌కు నూతన కమిటీ ఎన్నికైంది. ఈ కమిటీ 2024-26 వరకూ కొనసాగు తుంది. కమిటీ ఎన్నిక కోసం మంగళ వారం స్థానిక ఇన్నర్ రింగు రోడ్డులోని శ్రీకన్వెన్షన్‌లో క్రెడాయ్ జనరల్‌బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు క్రెడాయ్ గుంటూరు ఛాప్టర్ ఎలక్షన్ కమిటీ సభ్యులు ఆళ్ల శివారెడ్డి, మాజేటి ప్రసాద్, వంగా జగన్మోహన్‌రెడ్డి తెలియజేశారు. కమిటీ ఛైర్మన్‌గా ఆరుమళ్ల సతీష్‌రెడ్డి, ప్రెసిడెంట్ మామిడి రాము, వైస్ ప్రెసిడెంట్ తియ్యగూర వినోద్‌రెడ్డి, వెల్లపు శివనాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ మెట్టు సాంబశివరెడ్డి, జాయింట్ సెక్రెటరీలుగా మద్ది వెంకట నాగకార్తీక్, వట్టికూటి రమాకాంత్, అన్నపురెడ్డి భరత్‌రెడ్డి, ట్రెజరర్‌గా ఆళ్ల వెంకట నాగార్జునరెడ్డి, ఈసీ సభ్యులుగా జి.వెంకటరెడ్డి, పి.సాహిత్, వై.పవన్‌కుమార్, జి.శివనాగబాబు, మెట్టు వెంకటరెడ్డి, పి.వేణుగోపాల్‌రెడ్డి, యం.కళ్యాణ్ చక్రవర్తి, బడే సుబ్బారెడ్డి, శంకర రాజగోపాల్ ఎన్నికయ్యారు.

ఛైర్మన్, అధ్యక్షులు తదితరులు

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ర్యాగింగ్ నిర్మూలనపై ఆర్‌విఆర్‌లో అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు

స్నేహపూరిత వాతావరణంలో సాగే విద్యాభ్యాసం విద్యార్థి ఉజ్వల భవిష్యత్‌కు నాంది పలుకుతుందని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. కళాశాలలోని యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ విద్యార్థులతో ర్యాగింగ్ నిషేధ ప్రతిజ్ఞ చేయించారు. ర్యాగింగ్ పాశవిక చర్య అని, సీనియర్ విద్యార్థులు జూనియర్లకు ఆదర్శంగా నిలవాలని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, యాంటీ ర్యాగింగ్ కమిటీ కన్వీనర్ డాక్టర్ యం.సత్యసాయిరామ్ పాల్గొన్నారు.

యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

సదస్సులో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి - ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణపై అవగాహన

మాట్లాడుతున రమాదేవి

గుంటూరులో కాలేజీ విద్యార్థులతో కలిసి అవగాహన కార్యక్రమం చేపట్టిన ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

క్విట్ ఇండియా ఉద్యమం స్పూర్తితో యువత డ్రగ్స్, మద్యం, హింసకు దూరంగా ఉండాలని ఆలిండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ (ఐద్వా) రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి పిలుపునిచ్చారు. మంగళవారం యనమదలలోని కిట్స్ అక్షర్ కళాశాల, మలినేని ఇంజినీరింగ్ కాలేజిల్లో విద్యార్థులకు డ్రగ్స్, మద్యపానంపై మంగళవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి పాల్గొని మాట్లాడుతూ నేడు విచ్చల విడిగా డ్రగ్స్, మద్యం విద్యార్థులను టార్గెట్ చేసి సరఫరా చేయటం వల్ల వారు వాటిని వినియోగించి, హింసా ప్రవృత్తితో భవిష్యత్‌ను పాడు చేసుకుంటున్నారని అన్నారు. అంతే కాకుండా సంఘ విద్రోహలుగా మారుతున్నారని అన్నారు. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపు తున్నామని పాలకులు మాటలు చెబుతున్నా ఆచరణలో అమలు కావట్లేదన్నారు. ఎన్‌డిపిఎస్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. యువత కెరీర్‌తో కొట్టుకుపోకుండా సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. మత్తు పదార్థాలను అరికట్టడంలో అందరూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసి, హింసను ప్రేరేపించే వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకోటయ్య, వివిధ విభాగాధిపతులు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని డ్రగ్స్ నివారణకు నాంది దినోత్సంగా నిర్వహించుకుందామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్.సమీర్ అన్నారు. ఎస్ఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డ్రగ్స్ నివారించాలని కోరుతూ నగరంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమీర్ మాట్లాడుతూ నగరంలో డ్రగ్స్ వినియోగం పెరుగుతుందన్నారు. ప్రజలు ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు బానిసలు అవుతూ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. కావున డ్రగ్స్ నివారణకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు ఎ.యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

తెనాలి చైతన్య జూనియర్ కాలేజీ విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహంచారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తెనాలి మండల కార్యదర్శి సుభాష్ , ఉపాధ్యక్షులు శశికాంత్, నాయకులు శరణ్ కాలేజీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

పెదనందిపాడులో

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని మార్నింగ్ స్టార్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కే.పవన్ మాట్లాడారు. కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి షరీఫ్, ఉపాధ్యక్షుడు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గద్దె అభిలాష్, అధ్యక్షులు కె.భాగ్యరాజు, ఉపాధ్యక్షులు డి.అభి ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫిరంగిపురం, తెనాలిలో డగ్స్ వ్యతిరేక ప్రచారంలో ఎస్ఎఫ్ఐ నాయకులు

మారథాన్‌లో టిజెపిఎస్ విద్యార్థినులకు బహుమతులు

గెలుపొందిన విద్యార్థినులతో సెక్రెటరీ,ప్రిన్సిపాల్ తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ విభాగం జిల్లా స్థాయిలో నిర్వహించిన 5 కిలో మీటర్ల మారథాన్‌లో మహిళల పరుగు పందె ంలో టిజెపిఎస్ కాలేజి విద్యార్థినులు సి.చేతన, యస్.కె.పర్వీన్ మొదటి, ద్వితీయ స్థానాలు సాధించి రూ.7వేలు, రూ.5వేలు నగదు బహుమతి పొందినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.వి.బ్రహ్మం తెలిపారు. మంగళ వారం ఆయా విద్యార్థులను సెక్రెటరీ అభినందించారు. విద్యార్థులు చదు వుతో పాటు వారికి ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని రాణించాలని అన్నారు. ప్రిన్సిపాల్ ఏ.బి.పి. మనో హర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో విజయం సాధించిన వీరు రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.విద్యార్థినులను కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాంసుందర్, వాసవి విద్యానిది కమిటీ సెక్రటరీ పోలిశెట్టి నాగసుందరం అభినందించారు. కార్యక్రమంలో కళాశాల పి.జి. ప్రిన్సిపాల్ డాక్టర్. యస్.అనితా దేవి, వ్యాయామ అధ్యాప కులు ఆర్. శివాజి, జిల్లా ఎన్ఎస్-ఎస్ అధికారి డాక్టర్ జె.వి. సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

మలినేనిలో ప్రేరణ కార్యక్రమాలు

ప్రజాశక్తి-గుంటూరు

మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో మొదటి సంవత్సరం విద్యార్థులకు మంగళవారం ప్రేరణ కార్యక్రమాలు నిర్వహించారు.. ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ శ్రీరమ్య పాల్గొని నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థినులు పోటీని ఎలా అదిగమించాలి, సోషల్ మీడియాలో జరుగుతున్న అరాచకాల నుండి ఎలా బయటకు రావాలి తదితర అంశాల గురించి వివరించారు. మధ్యాహ్నం సెషన్‌లో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి పాల్గొని మాట్లాడుతూ యువత దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు, డీన్ జె.కిషోర్‌బాబు, డాక్టర్ ఎ.శ్రీకృష్ణచైతన్య, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

హాజరైన డాక్టర్ శ్రీరమ్య తదితరులు